ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.03.06.2026 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రభుత్వ స్కాలర్ షిప్పులు గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యకు అవకాశాలు కల్పించి, వారి జీవితాలను మార్చివేశాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
2. దేశంలో వైద్య సేవలకు సంబంధించిన విధానంలో కీలక మార్పులు వచ్చాయని, చికిత్స పైనే కాక, నివారణ, పునరావాసం పై కూడా సమానంగా దృష్టి సారిస్తున్నామని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా చెప్పారు.
3. కారుణ్య నియామకాలకు వివాహితులైన కుమార్తెలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.
4. ఎల్ నినో వాతావరణ వ్యవస్థ ఏర్పడుతోందని, దీని వల్ల ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో విపరీతమైన మార్పులు చోటు చేసుకుంటాయని ప్రపంచ వాతావరణ సంస్థ WMO హెచ్చరించింది.

------------------------------

**REV PREZ – TRIBALS**

విద్యాభ్యాసం అనేది వ్యక్తులను స్వావలంబన గలవారిగా, చైతన్యవంతులుగా సమర్థులుగా తీర్చిదిద్దుతుందని, అందుకే అది సాధికారతకు ఒక శక్తివంతమైన సాధనమని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో స్కాలర్‌షిప్ పథకం ద్వారా లబ్ధి పొందిన గిరిజన విద్యార్థులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ఆర్థికంగా, సామాజికంగా విద్యాపరంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రగతి సాధించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రభుత్వ స్కాలర్‌షిప్ పథకాలు గిరిజన యువతకు ఉన్నత విద్యను, సరికొత్త అవకాశాలను అందుబాటులోకి తెచ్చి వారి జీవితాలను మార్చివేస్తున్నాయని ఆమె కొనియాడారు. భారతదేశంలో ప్రతిభకు కొరత లేదని స్పష్టం

చేసిన రాష్ట్రపతి ముర్ము, ఆ ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించి, అది రాణించడానికి సరైన వేదికను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

యువత దేశం బలానికి, ఆశకు ఉజ్వల భవిష్యత్తుకు ప్రతీకలని అభివర్ణించిన ఆమె, ముఖ్యంగా గిరిజన సమాజానికి చెందిన యువతీ యువకులు తమ మూలాలను, తమ ప్రజలను ఎప్పటికీ మరచిపోకూడదని పిలుపునిచ్చారు.

**S/B – DROUPADI MURMU**

**NSD**

-----------------------------

**TRIBAL AFFAIRS – CONCLAVE**

కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు న్యూఢిల్లీలో ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీస్, ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్స్ బలోపేతంపై జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సదస్సు ప్రారంభ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కొనసాగుతున్న 'జనజాతీయ గరిమ ఉత్సవ్ 2026'లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో గల 'సెంటర్ ఫర్ నానో సైన్స్ అండ్ ఇంజనీరింగ్'లో ఏర్పాటు చేసిన 'ట్రైనింగ్ ఫ్యాబ్'ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వర్చువల్ పద్ధతిలో ప్రారంభిస్తారు. దీనితో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నూతనంగా ఏర్పాటు చేసిన 75 స్పేస్ ల్యాబ్‌లను కూడా ఆమె ప్రారంభిస్తారు. దేశవ్యాప్తంగా గిరిజనాభివృద్ధి ఫలాలను చేరవేయడంలో బాధ్యత వహించే సంస్థాగత వ్యవస్థలను బలోపేతం చేయడంపై ఈ సదస్సు ప్రధానంగా దృష్టి సారిస్తుంది; ఇందులో భాగంగా పరిపాలన సంస్కరణలు, సమన్వయ యంత్రాంగాలు సాంకేతికత ఆధారిత సేవల పంపిణీ వంటి అంశాలపై చర్చిస్తారు. ఈ జాతీయ సదస్సులో దేశంలోని 26 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాల నుండి ప్రతినిధులు పాల్గొంటారని భావిస్తున్నారు.

**NSD**

-----------------------------

**EVE HOME - IMMIGRATION RULE**

కేంద్ర ప్రభుత్వం ఇమిగ్రేషన్  ఫారినర్స్ నిబంధనలకు చేసిన సవరణలను నోటిఫై చేసింది. దీని ప్రకారం, భారతదేశానికి 180 రోజుల వ్యవధి కోసం వచ్చే విదేశీయులు తమ బసను మరింత పొడిగించుకోవాలని భావిస్తే, వారి వీసా గడువు ముగియడానికి ముందే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. గతంలో, 180 రోజుల వ్యవధి ముగిసిన తర్వాత 14 రోజుల లోపు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి వీలుండేది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 'ఇమిగ్రేషన్ అండ్ ఫారినర్స్ రూల్స్, 2026'ను నోటిఫై చేస్తూ, ఇమిగ్రేషన్  ఫారినర్స్ రూల్స్, 2025 పరిధిలోని రిజిస్ట్రేషన్ కాలపరిమితి  అప్పీళ్ల యంత్రాంగంలో కీలక మార్పులను ప్రవేశపెట్టింది. అయితే, నిర్ణీత గడువు దాటిన తర్వాత ఆలస్యంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి కేవలం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే అనుమతి ఇస్తారు. ఈ నిబంధనలలో మొదటిసారిగా ఆన్‌లైన్ అప్పీల్ విధానాన్ని చేర్చారు.

**NSD**

**------------------------------**

**SC-SOVEREIGNTY**

దేశ సార్వభౌమాధికారానికి, వ్యక్తిగత స్వేచ్ఛకు మధ్య వైరుధ్యం ఏర్పడితే.. దేశ సార్వభౌమాధికారానికే తొలి ప్రాధాన్యత ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది, ముఖ్యంగా మాదకద్రవ్యాలు  సైకోట్రోపిక్ పదార్థాలకు సంబంధించిన కేసులలో ఈ నిబంధన వర్తిస్తుందని పేర్కొంది. జైలు లోపల నుంచే మొబైల్ ఫోన్లను ఉపయోగిస్తూ డ్రగ్స్ స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను నడుపుతున్న ఒక నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తూ పంజాబ్  హర్యానా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పక్కన పెడుతూ అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. సదరు నిందితుడికి గతంలోనూ నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం కింద ఇలాంటి నేరాలకే పాల్పడిన చరిత్ర ఉందని.. అందువల్ల బెయిల్‌పై ఉన్నప్పుడు అతడు మళ్లీ ఇలాంటి నేరానికి పాల్పడడనే నమ్మకం లేదని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది.

**NSD**

**------------------------------**

**NADDA-HEALTHCARE**

కేంద్ర ఆరోగ్య  కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా దేశంలో వైద్య సేవలకు సంబంధించిన విధానంలో కీలక మార్పులు వచ్చాయని అన్నారు. గతంలో కేవలం వ్యాధి నయం చేయడంపైనే ఉన్న దృష్టి, ఇప్పుడు నివారణ, పునరావాసం , పాలియేటివ్ సంరక్షణ  వృద్ధాప్య సంరక్షణ వంటి అంశాలతో కూడిన ఒక సమగ్ర వ్యవస్థగా రూపాంతరం చెందిందని ఆయన వివరించారు. పంజాబ్‌లోని ఎయిమ్స్ బటిండా రెండవ కాన్వొకేషన్ వేడుకలో ఆయన ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ఒక లక్షా 82 వేలకు పైగా 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో తొలి వేదికలుగా సేవలందిస్తున్నాయని ఆయన తెలిపారు. వ్యాధుల నివారణపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టడాన్ని ప్రస్తావిస్తూ, 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ పంచాయతీలు, ఆశా కార్యకర్తలు  ఫ్రంట్‌లైన్ ఆరోగ్య సిబ్బంది ద్వారా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహిస్తున్నామని మంత్రి చెప్పారు.

**S/B – JP NADDA**

**NSD**

-----------------------------

**SC DAUGHTERS**

కారుణ్య నియామకాల విషయంలో వివాహితలైన కుమార్తెలను మినహాయించడం కుదరదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. కుటుంబం అనే నిర్వచనం నుండి వివాహితలైన కుమార్తెలను మినహాయించడం పూర్తిగా ఏకపక్షమని, ఇది ఎంతమాత్రం సమర్థించదగినది కాదని రాజ్యాంగబద్ధంగా నిలవదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఒక ఉత్తర్వును పక్కన పెడుతూ జస్టిస్ పీఎస్ నరసింహ   జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. కారుణ్య నియామకాల ప్రయోజనాల కోసం కుటుంబం అనే నిర్వచనంలో వివాహిత కుమార్తె చేరదని గతంలో హైకోర్టు పేర్కొంది. సాధారణంగా ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి సర్వీసులో ఉండగా మరణించినా లేదా వైద్యపరమైన కారణాల వల్ల ముందస్తు పదవీ విరమణ చేసినా.. ఆ కుటుంబంలోని ఒక సభ్యునికి ప్రభుత్వం ఇచ్చే ఉద్యోగాన్ని కారుణ్య నియామకం అంటారు. మరణించిన ఒక డీలర్ వివాహిత కుమార్తె దాఖలు చేసిన అప్పీల్‌పై సుప్రీంకోర్టు ఈ విచారణ చేపట్టింది. కారుణ్య

ప్రాతిపదికన 'ఫేర్ ప్రైస్ షాప్' డీలర్‌గా తనను నియమించాలనే అభ్యర్థనను తిరస్కరిస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును ఆమె సుప్రీంకోర్టులో సవాలు చేసింది. కుటుంబం అనే నిర్వచనం నుండి వివాహిత కుమార్తెలను మినహాయిస్తూ ప్రభుత్వం 2019లో జారీ చేసిన ఉత్తర్వును ఆ మహిళ కోర్టులో సవాలు చేసింది.

**NSD**

-----------------------------

**RASHTRIYA BAL PURASKAR – NOMINATION**

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ (PMRBP) 2026 అవార్డుల కోసం కేంద్ర ప్రభుత్వం నామినేషన్లను ఆహ్వానించింది. వివిధ రంగాలలో అసాధారణ ప్రతిభ కనబరిచిన పిల్లలకు రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేస్తారు. ఈ అవార్డుల కొరకు దరఖాస్తులను సమర్పించడానికి జూలై 31వ తేదీని చివరి తేదీగా నిర్ణయించారు. తమ నామినేషన్లను కేవలం జాతీయ అవార్డుల పోర్టల్ (awards.gov.in) ద్వారా మాత్రమే సమర్పించాల్సి ఉంటుందని కేంద్ర మహిళా  శిశు వికాస మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------------

**EL NINO**

ప్రపంచ వాతావరణ సంస్థ (WMO) అంతర్జాతీయంగా తీవ్రమైన వాతావరణ మార్పులకు కారణమయ్యే 'ఎల్ నినో' (El Nino) వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నాయని, దీని ప్రభావం ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా తీవ్రంగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ ఏడాది జూన్ నుండి ఆగస్టు మధ్య కాలంలో ఎల్ నినో ఏర్పడటానికి 80 శాతం అవకాశాలు ఉన్నాయని, ఇది నవంబర్ వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ సంస్థ తెలిపింది. వాతావరణ మార్పుల దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మరోవైపు, భారత వాతావరణ శాఖ (IMD) గురువారం నాటికి కేరళలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని అంచనా వేసింది. జూన్ 4వ తేదీ నుండి నైరుతి రుతుపవనాలు లక్షద్వీప్ సముదాయంలోని మరికొన్ని ప్రాంతాలు, కేరళ, తమిళనాడు ఆగ్నేయ

బంగాళాఖాతంలోని మిగిలిన ప్రాంతాలలోకి మరింత ముందుకు సాగడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎమ్‌డీ పేర్కొంది.

**NSD**

----------------------------

Ministry of Tribal Affairs will organise the National Conclave on Strengthening of Integrated Tribal Development Agencies and Integrated Tribal Development Projects in New Delhi today.President Droupadi Murmu will address the inaugural session of the conclave. The event is being held as part of the ongoing Janjatiya Garima Utsav 2026. President Droupadi Murumu will virtually inaugurate the Training Fab established at the Centre for Nano Science and Engineering at Indian Institute of Science, Bengaluru. She will also inaugurate 75 Space Labs established across Eklavya Model Residential Schools in different parts of the country. The conclave will focus on strengthening the institutional systems responsible for tribal development delivery across the country, including governance reforms, convergence mechanisms and technology-enabled service delivery. Representatives from 26 States and 4 Union Territories are expected to participate in the conclave.

The Supreme Court has said, if there is a conflict between the country's sovereignty and personal liberty, the former will take priority, especially in cases involving narcotic drugs and psychotropic substances. The court made the remarks while setting aside a Punjab and Haryana High Court order that had granted bail to a man accused of operating a drug-trafficking network from inside a jail using mobile phones. The apex court said in this case, there are antecedents involving commission of offences of the very same nature under the Narcotic Drugs and Psychotropic Substances (NDPS) Act and therefore, it cannot be said that the accused is not likely to commit such an offence while on bail.
The Supreme Court has held that married daughters cannot be excluded from compassionate appointment, saying that the omission of married daughters from the definition of family is manifestly arbitrary, unjustified and constitutionally untenable. A bench comprising Justices PS Narasimha

and Alok Aradhe made the observation while setting aside an order of the Allahabad High Court. The High Court had held that the definition of family does not include a married daughter for the purpose of compassionate appointment. In a compassionate appointment, the government gives a job to a family member if an employee dies while in service or retires early due to medical reasons. The top court was hearing an appeal filed by a woman, a married daughter of a deceased dealer, who challenged an order of the high court that rejected her claim for appointment as a fair priceshop dealer on compassionate grounds. The woman challenged a 2019 government order that excluded married daughters from the definition of family.

**REV PREZ – TRIBALS:** President Droupadi Murmu has said that education is a powerful means of empowerment as it enables individuals to become self-reliant, aware and capable. Addressing the tribal beneficiaries of scholarship scheme in New Delhi today, the President said that true development can only be achieved when all sections of society progress socially, economically, and educationally. She highlighted that the government scholarship schemes have transformed the lives of tribals by enabling access to higher education and new opportunities. President Murmu emphasized that India has no shortage of talent and stressed on the need to identify, nurture, and provide the right platform for it to flourish. (Byte - Droupadi Murmu) The President said that the Central government is making continuous efforts, through various schemes, to empower and uplift the youth belonging to tribal communities. She added that scholarship schemes are not merely means of financial assistance but it serve as vehicles to give wings to the dreams of youth. President Murmu said, scholarships open doors to new possibilities in the lives of youth who possess immense talent but are held back from progressing due to a lack of resources. The President said that the youth represent the strength, hope, and bright future of the nation. She urged the young people, especially those from tribal communities, not to forget their roots and their people.

**EVE HOME - IMMIGRATION RULE:** Centre has notified amendments to the Immigration and Foreigners Rules, mandating that foreigners arriving in India for up to 180 days must register themselves before the expiry of their visa if they seek to extend their stay in the country. Previously,

registration had to be completed within 14 days after the end of the 180-day period. The Ministry of Home Affairs has notified the Immigration and Foreigners (Amendment) Rules, 2026, introducing key changes to registration timelines and the appeals mechanism under the Immigration and Foreigners Rules, 2025. However, late registration beyond this period will now be permitted only under emergent circumstances. For the first time, an online appeal system has been added in the rules. A person affected by any order can now file an online appeal with the Commissioner of the Bureau of Immigration. The appeal must be filed within 30 days of receiving the order. The Commissioner will have to give a decision after hearing the concerned party and the matter should be resolved within 60 days.

**NADDA-HEALTHCARE:** Health and Family Welfare Minister JP Nadda has said that country's healthcare approach has evolved from a predominantly curative model to a comprehensive framework. This framework consists of preventive, rehabilitative, palliative and geriatric care. He said that over one lakh 82 thousand Ayushman Arogya Mandirs are serving as the first point of contact for healthcare services across the country. He was addressing the second convocation ceremony of AIIMS Bathinda in Punjab today. Emphasizing the government's focus on preventive healthcare, the Minister said that all individuals above 30 years of age are being encouraged to undergo regular screening through Panchayats, ASHA workers and frontline health personnel. Sharing the progress achieved under these initiatives, he said that over 36 crore people have been screened for oral cancer, more than 17 crore women for breast cancer and over 9 crore women for cervical cancer. The Minister lauded the AIIMS contribution towards strengthening tertiary healthcare, medical education and research in the region. The Minister also dedicated the Child Development and Early Intervention Centre to the community. The Centre will play a crucial role in the early identification, diagnosis and management of developmental disorders and disabilities among children.

**RASHTRIYA BAL PURASKAR – NOMINATION:** The Government has invited nominations for the Pradhan Mantri Rashtriya Bal Puraskar (PMRBP) 2026. This prestigious award is conferred by the President to children who have made exceptional contributions in various fields. The last date for

submission is 31st July. The award is presented to children who have demonstrated excellence in categories including bravery, social service, environment, sports, art and culture, and science and technology.

The Ministry of Women and Child Development informed that nominations from any citizen will be received only through the National Awards Portal on awards.gov.in.

**EL NINO:** The World Meteorological Organisation (WMO) has issued a strong warning that the El Nino weather pattern is forming and is expected to cause extreme weather around the world this year. The weather agency said, there is 80 percent chance that an El Nino event will develop between June and August this year and it is expected to last till November. Scientists said, climate change will make its impact severe. The El Nino forms when weakening trade winds result in warmer waters in the eastern Pacific. This phenomenon often leads to higher global temperatures and altered rainfall patterns, causing droughts in some regions and heavy rainfall and flooding in other region. It also affects hurricane formation.

**IMD – KERALAM:** India Meteorological Department (IMD) has forecast that the Southwest monsoon is likely to set in over Keralam around Thursday. The conditions are favourable for further advance of the southwest monsoon into some more parts of Lakshadweep Islands, Kerala, Tamil Nadu and the remaining parts of southeast Bay of Bengal from around 4th June.